

## మొక్కజొన్న కేంద్రాన్ని రైతులు
# సద్వినియోగం చేసుకోవాలి

- **ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

సిద్దిపేట జిల్లా మిర్దొడ్డి మండలం అందె గ్రామంలో బుధవారం నాడు పిఏసిఎస్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని , యస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,మిరుదొడ్డి కో ఆపరేటివ్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి లతో కలసి ప్రారంభం చేశారు. ఈసందర్బంగా యస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ,మొక్కజొన్న రైతులు పడుతున్న అవస్థలు చూసి,రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మిరుదొడ్డి మండలము తో పాటు, అందె గ్రామములో మరో సెంటర్ ను ప్రారంభిస్తూన్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి రైతు మీ స్వంత పొలములో దాన్యము ను అరబెట్టుకొని మొక్కజొన్నలు మార్కెట్ కి తీసుకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు 2400 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందనీ, దళారులను నమ్మి మోసపోవద్దని, గిట్టుబాటు ధర పొందాలని, ప్రతి రైతు దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన రాష్ట్ర మంత్రి మండలికి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీ రఘునందన్ రావు, మార్క్ పేడ్ డి ఎం లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో అందె జేఏసీ కన్వీనర్ వారాల రాజు, కో ఆపరేటివ్ డైరెక్టర్ రంగనాబోయిన కుమార్,అందె ప్రవీణ్, యాదగిరి, లింగం, సత్తయ్య, డైరెక్టర్ లు నర్సీములు, నాగులు, రవి, నర్సిములు,సి యి ఓ రాజు పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.



## మిరుదొడ్డి మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 108వజయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి నవంబర్ 19.**

హరిత విప్లవం పేదరిక నిర్మూలనకు కృషి చేసిన వీర వనిత. స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ ఆశయా సాధనకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది. మిరుదొడ్డి టౌన్ ప్రెసిడెంట్ మద్దెల సుదర్శన్ వైస్ ప్రెసిడెంట్ రంగనబోయిన రామకృష్ణ. మిరుదొడ్డి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మిరుదొడ్డి టౌన్ అధ్యక్షులు మద్దెల సుదర్శన్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ దేశంలో హరిత విప్లవం పేదరిక నిర్మూలన కృషిచేసిన వీర వనిత అని కొనియాడారు ఉక్కు మహిళగా పేరు పొందారని తెలిపారు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఆశయాలను కొనసాగిస్తూ పేదలకు ఇందిరమైండ్లు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే




లక్ష్యంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి టౌన్ అధ్యక్షులు మద్దెల సుదర్శన్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ సీనియర్ నాయకులు చెన్నై భూపాల్ నర్రరాజు పరుశరాములు కుమార్ కనకరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరమ్మ దేశానికి చేసిన
# సేవలు మరువలేము

- **రాంగోపాల్‌పేట్ లో ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ**
- **ఎంపీ అనిల్ కుమార్ యాదవ్**

**సికింద్రాబాద్, నవంబర్ 19 ( సిద్దిపేట పవర్ ):**

దేశానికి సేవలందించిన దివంగత మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ చేసిన మేలును దేశ ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ అన్నారు. రాంగోపాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు దుండిగల్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ అంబేద్కర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఇందిరాగాంధీ నూతన విగ్రహాన్ని బుధవారం ఆమె జయంతి సందర్భంగా అనిల్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశానికి తొలి మహిళా ప్రధానిగా మహిళల కోసం, ఎస్సీ-ఎస్టీల కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. బ్యాంకుల జాతీయాకరణ, రాజబరణాల రద్దు వంటి కీలక నిర్ణయాలు ఆమె తీసుకున్న ఘనతను గుర్తుచేశారు. పేదలకు 'రోటీ-కపడా-మకాన్' నినాదంతో ఆమె చేసిన సంక్షేమం నేటికీ ఆదర్శమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పుడు ఇదే ఆలోచనా విధానాన్ని అనుసరిస్తున్నాయని, వైఎస్ రాజశేఖరరెడ్డి, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఆమె బాటలోనే పాలన సాగిస్తున్నారని అనిల్‌కుమార్ అన్నారు. కార్యక్రమంలో మహేష్‌కుమార్, నాగరాజు, రఘు ముదిరాజ్, ప్రేమ్‌సాగర్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో
# ఘనంగా కార్తీక దీపోత్సవం

- **శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణం దీప కాంతుల వెలుగు**
- **అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుంది**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి**

: గజ్వేల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామ ఉమా మహేశ్వర ఆలయంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు, తులసి దాత్రి నారాయణ కళ్యాణం, గోపూజ, సామూహిక వాసవి పారాయణం సహస్ర దీపారాధన నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు, అల్పాహారం అందజేశారు , కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, ఆర్యవైశ్య నాయకులు నంగునూరి సత్యనారాయణ,గంప శ్రీనివాస్, రావికంటి చంద్ర శేఖర్, ఆర్యవైశ్యులు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంత మంచే జరుగుతుందని,ఆ పరమ శివునికి ఇష్టమైన కార్తీక మాసంలో కార్తీక దీపోత్సవం కార్యక్రమం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం నాయకులకు అభినందనలని, ఇంత చక్కటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఆ అమ్మవారి దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దైవ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా



అందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. అనంతరం నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా సహస్ర దీపాలంకరణతో పాటు 18,116 దీపాలతో కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తో పాటు ప్రముఖులు హాజరైనందుకు సంతోషంగా ఉందని, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్యులు నాయకులు,మహిళలు ,చిన్నారులు,యువకులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా బండి నరేష్ నియామకం

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి:**

దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సిద్దిపేట జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీగా జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామానికి చెందిన బండి నరేష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం, యువజన విద్యార్థి విభాగం ఐకాస రాష్ట్ర ఇంచార్జ్ వనం రమేష్, రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరిలు తెలిపారు. బుధవారం సిద్దిపేట లో బండి నరేష్ కు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు చంద్రం మాట్లాడుతూ సంఘం కార్యక్రమాలను అనుసరించి గ్రామాల్లో మండలాల్లో కమిటీలు వేస్తూ సంఘంను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. దళితుల అభివృద్ధికి కృషి చేయాలని, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక



## వరకట్నం వేధింపులు తాళలేక వివాహిత మృతి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

గజ్వేల్ మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన సదాఫ్రీన్ వయసు 21 సం.రాలు ఈ సంవత్సరం మే నెలలో జగదేవపూర్ మండలం అలీరాజ్ పేట గ్రామానికి చెందిన ఫరీద్ తో వివాహం జరిగింది. మూడు నెలల తర్వాత నుంచి వరకట్నం గురించి గొడవలు జరిగాయి. బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆలీ రాజ్ పేటలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో వరకట్న వేధింపులు తాళలేక సదాఫ్రీన్ ఫ్యాన్ కు చున్నితో ఉరివేసుకొని మృతి చెందింది. భర్త ఫరీద్, అత్త జరీనాబి, మామ మొహమ్మద్ కలిసి చంపారని ఫిర్యాదు చేసిన మృతురాలి తండ్రి షాబుద్దీన్. మృతదేహం ప్రస్తుతం గజ్వేల్ లోని ప్రభుత్వాసుపత్రిలో గల మార్చురీలో ఉంది.పోలీసులు



## భారత వీరనారి అసమాన ధైర్యసహసాల ప్రతీక ఝాన్సీ లక్ష్మీబాయి జిల్లెల్ల ఫణిందర్ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**దుబ్బాక, సిద్దిపేట పవర్ నవంబర్: 19 ప్రతినిధి**

దుబ్బాకలో బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ దుబ్బాక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మి భాయ్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లెల్ల ఫణిందర్ మాట్లాడుతూ 197వ ఝాన్సీ రాణి లక్ష్మీ భాయ్ జయంతి సందర్భంగా ఝాన్సీ రాణి లక్ష్మీ భాయ్ యొక్క గొప్ప తనం గురించి చెప్పడం జరిగింది.అతి చిన్న వయసులో వివాహం చేసుకుని అటు కుటుంబానీ చూసుకుంటూ ఆటు సమాజంలో బ్రిటిష్ పరిపాలనలో ప్రజలకు జరుగుతునటువంటి అరాచకాలను ఏదురు నిలిచి పోరాడింది. భారత దేశానికి రాణి లాగా నిలిచింది. ఈరోజు సమాజంలో ఎన్నొ రంగాలలో మహిళలు దూసుకోవెళ్తున్నారు కావున అమ్మాయి అబ్బాయి అనే తేడా లేకుండా అన్ని రంగాలలో ముందు



ఉండి నడిపించాలి . స్త్రీ అంటేనే ఓపికకి మారుపేరు అలాంటి స్త్రీ అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని చెప్పడం జరిగింది. ధైర్య సాహసాలతో అమ్మాయిలు ఎలాంటి పనిని అయిన సాధించవచ్చు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జెస్వంత్, అఖిలేష్ , కృష్ణవర్ధన్, శేఖర్,వివేక్, బన్నీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షర సేద్యానికి అశ్రునివాళులు
## విశ్వ కవి అందెశ్రీ సంస్మరణ గీతం

- **సాంస్కృతిక కళాకారుడు పిన్నింటీ రత్నం..**

**చేర్యాల, నవంబర్ 19 (సిద్దిపేట పవర్)**

తెలంగాణ రాష్ట్ర ప్రముఖ కవి అందెశ్రీ ఇటీవల మరణించిన విషయం అందరికీ తెలిసిందే.. ఆయనను స్మరించుకుంటూ సాంస్కృతిక కళాకారుడు పిన్నింటీ రత్నం ఒక గేయాన్ని రచించాడు..ఈ సందర్భంగా ఆయన దానిని మీడియా మిత్రుల సమక్షంలో విడుదల చేశారు..

**పాట మాటల రాగమేది**
**పల్లె ప్రకృతి కలము ఏది**
**కాలమే నిన్ను మోసేన**
**మా అందెశ్రీ మము విడిచెనా (పాట )**
**చరణం/ ఓరుగల్లు ముద్దుబిడ్డ**
**కన్న ఊరు రేబర్తిలో/**
**మట్టిని నువ్వు నమ్ముకున్నవు ఎట్టి కూలీ పనులు చేసి/ కష్టమెంతో పడ్డవూ**
**మా అందె ఎల్లయ్యగాను (పాట )**
**చరణం/ పల్లె పాటల పదములల్లి తల్లిని మెప్పించగలిగే /**
**ఘల్లు ఘల్లున ఓరుగల్లు చరితనే తన కీర్తి పాటే/**
**ఎల్లలందరూ మురిసేనే**
**ఖ్యాతిగా వర్ధిల్లేనే (పాట)**
**చరణం/ మాయమై పోయేనమ్మ మనిషన్నవాడు అనెనూ/ మానవత్వం ఉన్నవాడు నోటికొక్కడు ఉంటాడనెను/ సృష్టిలోనా జన్మనే ఇష్టముగా తన కవిత రాసే ఈ విధంగా సాగే ఈ గేయాన్ని పిన్నింటీ రత్నం అందెశ్రీ కి అంకితం చేశారు..**



## CMRF చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**చేర్యాల, నవంబర్ 19 (సిద్దిపేట పవర్)**

చేర్యాల పట్టణంలోని స్థానిక రేణుక గార్డెన్ లో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలంలోని లబ్ధిదారులకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి CMRF చెక్కులను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ లబ్ధిదారులు ఇబ్బంది పడొద్దు అనే ఉద్దేశ్యంతో వారికి వెనువెంటనే ఈ చెక్కులను పంపిణీ చేస్తున్నామని, ప్రజలకు ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని పథకాలను నేను, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మీకు అందచేస్తారు అని తెలిపారు..ఈ కార్యక్రమంలో మూడు మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..



## డాక్యుమెంట్ రైటర్స్ పై విమర్శలు చేయడం న్యాయవాదికి తగదు

**వనపర్తి,నవంబర్ 19 (సిద్దిపేట పవర్):**

వనపర్తిలో దస్తావేజు డాక్యుమెంట్ రైటర్స్ కాపీ పేస్ట్ చేస్తూ లీగల్ గా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తయారు చేయడం లేదని వనపర్తికి చెందిన ఓ ప్రముఖ న్యాయవాది తమపై విమర్శలు చేయడం సరికాదని డాక్యుమెంట్ రైటర్స్ సంఘం తీవ్రంగా ఆక్షేపించింది. తెలంగాణ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్, జిల్లా అధ్యక్షులు సంద రమేష్ ల నేతృత్వంలో బుధవారం సమావేశమై పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తిలో ఓ పేరున్న న్యాయవాది పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని కానీ తాము డాక్యుమెంట్ రైటర్స్ వృత్తిని నమ్ముకుని జీవనం వెళ్ళదీస్తుంటే సదరు న్యాయవాది మాత్రం న్యాయవాద వృత్తితో పాటు డాక్యుమెంట్ రైటర్స్ గా కొనసాగుతూ తన ఇంట్లోనే అధిక డబ్బులకు డాక్యుమెంట్స్ తయారుచేసి డబ్బులు సంపాదిస్తున్నాడని ఆరోపించారు. తాము మాత్రం డాక్యుమెంట్ రైటర్స్ వృత్తిపై ఆధారపడి జీవిస్తుంటే అది జీర్ణించుకోలేని న్యాయవాది తమ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విమర్శించడం సరికాదన్నారు.కార్యక్రమంలో



కాటమోని కృష్ణ గౌడ్,ఆదిల్,శివ, జయ రాములు,మన్యంకొండ, సురేష్,ఉందే కోటి మహేష్, మన్నెంకొండ సాగర్,గణేష్,మణి వర్ధన్,ఎడవల్లి రమేష్,కరుణాకర్, రవి నాయక్,మహేష్ యాదవ్, శ్రీకాంత్,సిద్ధార్థ నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.